తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460


ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
07 జూన్2024
సంపుటి : 02
సంచిక :4
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ హడావిడీ





- ప్రభుత్వ ఏర్పాటులో బిజెపి, ఎన్‌డిఎ కసరత్తు
- నేడు ఎన్‌డిఎ, బిజెపి ఎంపిల భేటీలో నేతగా మోడీ ఎంపిక
- కీలక మంత్రి పదవులపై దృష్టి పెట్టిన టిడిపి, జెడియూ

తరంగాలు-న్యూఢిల్లీ,

దేశరాజధాని హస్తినలో రాజకీయ వాతావరణం హడావిడి కనిపిస్తోంది. ఎన్‌డిఎ నేతల రాక, గెలిచిన ఎంపిలంతా ఢిల్లీకి చేరుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ముందు శుక్రవారం బిజెపి ఎంపిలతో మోడీ భేటీ కానున్నారు. అలాగే ఎన్‌డిఎ పక్ష ఎంపీలతోనూ వేరుగా భేటీ కానున్నారు. వీరంతా కలిసి మోడీని నేతగా ఎన్నుకున్న తరవాత, ఎన్‌డిఎ నేతలతో కలసి మోడీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మను కలుసుకుంటారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి కోరుతూ లేఖను అందచేస్తారు. ఈ క్రమంలో 8న మోడీ ప్రమాణస్వీకారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్‌డిఎ కూటమి పార్టీలతో కలసి బిజెపి మరోమారు -మిగతా 2 లో




## నేటినుంచి ప్రజావాణి పునఃప్రారంభం

- యధావిధిగా అర్జీల స్వీకరణ

హైదరాబాద్, ప్రజావాణి యధావిధిగా శుక్రవారం పునఃప్రారంభం కానుంది. లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వల్ల తాత్కాలిక వాయిదా పడింది. అయితే.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ముగిసినందున తిరిగి ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి వెల్లడించారు. -మిగతా 2 లో



## తెలంగాణ ప్రజల గండెచప్పడుగా ఉంటాం

- రిజర్వేషన్ల రద్దు పేరుతో దుష్ప్రచారం
- కాంగ్రెస్ తప్పడు ప్రచారంతోనే దెబ్బతిన్నాం
- భవిష్యత్‌లో తెలంగాణలో మరింత సత్తా చాటుతాం
- ఎపిలో కూటమి గెలుపుతో మంచి రోజులు వచ్చాయి
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

తరంగాలు-న్యూఢిల్లీ,

భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని.. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో 47 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అత్యధిక ఓట్లు వచ్చాయి. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పోటీ చేయలేదు.. ఎంఐఎం పోటీ చేసింది. లోపాలు సరిదిద్దుకుని భవిష్యత్తులో రాష్ట్రంలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. 6 నెలల్లోనే -మిగతా 2 లో



## ప్రభుత్వం ఏర్పడక ముందే దాడులు

-పోలీస్ వ్యవస్థ నిస్తేజంగా మారింది
-ఎక్స్ వేదికగా మాజీ సిఎం జగన్ ఆవేదన

అమరావతి,
ఎపిలో కొత్త ప్రభుత్వం ఏర్పడక ముందే తెలుగుదేశం పార్టీ దాడులతో రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత భయానక -మిగతా 2 లో

## లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ ?



- రాహుల్ ఎంపికకే మొగ్గు చూపుతున్న కాంగ్రెస్ ఎంపిలు

తరంగాలు-న్యూఢిల్లీ,

ఊహించని రీతిలో ప్రతిపక్ష కూటమి పుంజుకోవడం వల్ల దేశ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మొగ్గు పూర్తిగా బీజేపీపై వైపే ఉంటుందని అనుకున్నా ప్రతిపక్షాలూ గట్టిగానే నిలబడ్డాయి. ఇండియా కూటమితో కాంగ్రెస్ అనూహ్యంగా బలపడింది. 99 స్థానాలు సాధించి అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. ఈ క్రమంలో లోక్‌సబలో ప్రతిపక్ష నేత ఎవర్న చర్చ సాగుతోంది. ఈ మేరకు ఇండీ కూటమిలో సంప్రదింపులు, చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే లోక్‌సభలో -మిగతా 2 లో



## ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో ఆధిక్యంలో తీన్మార్ మల్లన

-రిటిర్నింగ్ అధికారి తీరుపై బిఆర్‌ఎస్ అభ్యంతరం

తరంగాలు-నల్లగొండ,

పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆధిక్యంలో తీన్మార్ మల్లన ఆధిక్యంలో ఉన్నారు. ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యం ప్రదర్శించారు. అయితే రిటర్నింగ్ అధికారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని బిఆర్‌ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి అభ్యంతరం చెప్పారు. నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద గందరగోళ -మిగతా 2 లో



## మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో సందడి

- అన్నయ్య ఆశీర్వాదం తీసుకున్న పవన్ కళ్యాణ్
- పాదాభివందనం చేసి ఆలింగనం చేసుకున్న తమ్ముడు
- కేక్ కట్‌చేసి..బాణాసంచాతో స్వాగతించిన మెగా ఫ్యామిలీ

హైదరాబాద్, మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో జనసేన విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. తమ్ముడు గెలవడంతో కుటుంబం అంతా ఆనందలో మునిగితేలింది. పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన జనసేన అధినేత -మిగతా 2 లో

## రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే తక్షణ కర్తవ్యం

- కూటమి ప్రభుత్వంతో ముందుకు సాగాల్సిందే
- మంత్రి పదవుల విషయంలో పట్టువిడుపులు ఉండాల్సిందే
- కత్తిమీద సాములా చంద్రబాబు నాయుడు పరిస్థితి



అమరావతి, రాష్ట్రంలో టిడిపి కూటమి అతికొద్ది రోజుల్లోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంతో పాటు, అప్పులను తేర్చడం కూడా అంతే కష్టం కానుంది. దీనికితోడు ఇప్పుడు ఉమ్మడి ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుంది. ప్రభుత్వంలో -మిగతా 2 లో

# దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ హడావిడి

(మొదటి తరువాయి)

అధికారం చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కూటమిలో భాగస్వామ్య పార్టీలైన టిడిపి, జెడియు కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారాయి. ఈ పార్టీలు తమ ప్రధాన డిమాండ్లను మోడీ ముందుంచినట్లు తెలుస్తోంది. అధికారికంగా బయటకు వెల్లడించనప్పటికీ బుధవారం జరిగిన ఎన్‌డిఎ సమావేశంలో మిత్రపక్ష పార్టీలు పదవుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, కీలక శాఖలను తమకు కేటాయించాలని డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది. కాగా, ఎన్‌డిఎ కూటమిలో 16 ఎంపీ సీట్లు గెలిచి కీలకంగా మారిన టిడిపి.. కొత్త ప్రభుత్వంలో ఐదు మంత్రి పదవులను ఆశిస్తున్నట్లు సమాచారం. లోక్‌సభ స్పీకర్, ఆర్థికశాఖ సహాయమంత్రి పదవులతో సహా ఐదు మంత్రిపదవులను డిమాండ్ చేసినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అలాగే రోడ్లు, పంచాయతీరాజ్, ఆరోగ్యం, విద్య వంటి కీలకమైన శాఖలపై టిడిపి దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ శాఖల్లో కూడా టిడిపి మంత్రి పదవులను కోరే అవకాశముందని వార్తలొస్తున్నాయి. బీహార్‌లో 12 సీట్లు గెలుచుకున్న జెడియు కొత్త ప్రభుత్వంలో రైల్వే మంత్రి పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కర్ణాటకలో జెడిఎస్ పార్టీ రెండు ఎంపి సీట్లే గెలిచింది. ఈ పార్టీ వ్యవసాయ శాఖపై దృష్టిపెట్టినట్లు వార్తలొస్తున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో సరైన మెజార్టీ బీజేపీకి రాలేదు.. దీంతో కూటమి పార్టీలైన టీడీపీ, జేడీయూ మద్దతు చాలా కీలకం.. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు సహకరిస్తే మాకేంటి అని ప్రాంతీయ పార్టీలు తమ డిమాండ్లను ముందుంచే అవకాశాలు వినిపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు పార్లమెంట్‌లో ఎన్డీయే ఎంపీల సమావేశం ఏర్పాటు చేశారు. బీజేపీ ఎంపీలంతా ఢిల్లీకి రానున్నారు. ఈ రాత్రికి బీజేపీ సీఎంలు, డిప్యూటీ సీఎంలు అందరూ ఢిల్లీకి రానున్నారు. అయితే గురువారం జనతాదళ్ ముఖ్య నేత కేసీ త్యాగి మీడియాతో మాట్లాడుతూ.. ఆ పార్టీ డిమాండ్స్ గురించి ప్రస్తావించాడు. జేడీయూ పూర్తి సపోర్ట్ బీజేపీకి ఉంది.. స్పెషల్ షరతులు ఏం లేవు, కానీ అగ్నిపథ్ పథకంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉంది.. ఆ స్కీంపై కేంద్ర ప్రభుత్వం, రక్షణశాఖ ఒకసారి సమీక్షించాలని కోరారు. అలాగే బీహార్ కు స్పెషల్ స్టేటల్ అనేది ఎప్పటి నుంచో ఉన్న డిమాండ్, అది జేడీయూ నాయకుల మనసులో ఉన్న కోరికని ఆయన చెప్పుకొచ్చాడు. అటు టీడీపీ పార్టీ వర్గాలు కూడా బీజేపీకి మద్దతు ఇస్తే వచ్చే ప్రతిఫలం గురించి చర్చిస్తున్నారు. ఐటీ, విద్యాశాఖ లాంటి నాలుగు కీలక కేంద్ర మంత్రి పదవులను టీడీపీ పార్టీ డిమాండ్ చేస్తోందని సమాచారం.. ఇరు పార్టీలు ఈ కింద డిమాండ్లను బీజేపీ ముందు ఉంచుతాయని ఆయా పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇదిలావుంటే హస్తినకు బీజేపీ నేతలు వెళుతున్నారు. ఎంపీలుగా విజయం సాధించిన తెలంగాణ ఎంపిలు బండి సంజయ్, డీకే అరుణ, రఘునందనరావు తదితరులు ఢిల్లీకి వెళుతున్న వారిలో ఉన్నారు. నేడు ఢిల్లీలో ఎన్డీఏ ఎంపీల సమావేశం జరగనుంది. బీజేపీ ఎంపీలు సమావేశానికి హాజరుకానుంది. ఇప్పటికే ఢిల్లీలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ ?

(మొదటి తరువాయి)

ప్రతిపక్ష నేతగా ఎవరుంటారన్న చర్చ ఇండీ కూటమిలో మొదలైంది. మొత్తం సేననముందుండి నడిపించిన రాహుల్ గాంధీకీ ఆ అవకాశం దక్కవచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. బీజేపీ తరవాత ఎక్కువ సీట్లు వచ్చింది కాంగ్రెస్‌కే. అంటే ప్రతిపక్ష హోదా ఈ పార్టీకి వచ్చేసింది. అందుకే ఈ పార్టీకి చెందిన రాహుల్ గాంధీనే ప్రతిపక్ష నేతగా ఉంటారన్న చర్చ మొదలైంది. ప్రతిపక్షనేత గట్టిగా ఉంటేనే లోక్‌సభలో వాణి వినిపించడానికి అవకాశం ఉంటుంది. ప్రతిపక్ష నేతలకు ప్రాధాన్యం ఉంటుంది. కేబినేట్ మోదా కూడా వస్తుంది. ఈ క్రమంలో నాయకుడిగా ఎదుగేందుకు అవకాశం కూడా ఉంటుంది. రాహుల్ గాంధీయే విపక్ష నేతగా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులు కూడా కోరుకుంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ సీనియర్ నేతలు ఈ ప్రతిపాదన తీసుకొచ్చారు. అయితే...కాంగ్రెస్ పార్లమెంటరీ మీటింగ్‌లో దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ రాహుల్ గాంధీయే ప్రతిపక్ష నేతగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ట్విటర్‌లో ఓ పోస్ట్ పెట్టారు. నేను ప్రజలను ఓట్లు అడిగింది రాహుల్ గాంధీ పేరు చెప్పుకునే. లోక్‌సభలో ఆయనే ప్రతిపక్ష నేతగా ఉండాలి. ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీలంతా ఈ ప్రతిపాదనకు మద్దతునిస్తారని అనుకుంటున్నాను. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఏం నిర్ణయిస్తుందో వేచి చూస్తాం అని ట్వీట్ చేశారు.

# తెలంగాణ ప్రజల గండెచప్పుడుగా ఉంటాం

(మొదటి తరువాయి)

కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు. భాజపాకు తెలంగాణ ప్రజలు 35 శాతానికిపైగా ఓట్లు వేశారు. మాపై విశ్వాసం ఉంచి.. అధిక స్థానాల్లో గెలిపించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క శాతం ఓటింగ్ మాత్రమే పెరిగింది. తెలంగాణలో చాలా చోట్ల భారాసకు డిపాజిట్లు రాలేదు. రాష్ట్ర ప్రజలు కాషాయ పార్టీకి అండగా నిలబడ్డారు. గతంలో రేవంత్‌రెడ్డి గెలిచిన మల్కాజిగిరిలో కూడా మేం గెలిచాం. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, సిద్దిపేట ఉన్న మెదక్‌లో విజయం సాధించాం. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారో భాజపా ప్రశ్నిస్తుంది. అమిత్‌షాపై తప్పుడు కేసు పెట్టారు. హస్తం పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తాం. ఏపీలో అద్భుతమైన మెజార్టీతో ఎన్డీయే అధికారంలోకి వచ్చింది. అక్కడి ప్రజలకు కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా సమిష్టిగా పనిచేస్తామని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అయిపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాదు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ఆరు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అక్రమంగా డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను ఇంకా నెరవేర్చడం లేదని గుర్తు చేశారు. ఫ్రీ ఆర్టీసీ బస్సు హామీ తప్ప ఏదీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ పోటీ చేసి బీజేపీని ఓడించాలని చూసిందని కిషన్ రెడ్డిఅన్నారు. కానీ వారు అనుకున్నది జరగలేదని వెల్లడించారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా బీజేపీ అత్యధికంగా ఎనిమిది స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లకు బలమైన ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించింది. ఃూష్ట్రంలో బీజేపీ తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయ్యి సమస్యల గురించి నిలదీస్తామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు ఇటీవల ఏపీలో చంద్రబాబు నాయుడు, పురంధేశ్వరి, పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి బ్రహ్మాండమైన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఏపీ ప్రజలకు మంచి రోజులు రానున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే తక్షణ కర్తవ్యం

(మొదటి తరువాయి)

జనసేన, బిజెపిలు భాగస్వామిగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం, మంత్రి పదవులను కేటాయించడం కత్తిమీద సాములాంటిదే. టిడిపిలో ఉన్న కొందరిని పక్కన పెడితే తప్ప బిజెపి, జనసేనలకు పదవులు ఇవ్వడం కుదరదు. అలాగే టిడిపిలో ఉన్న వారు కూడా చంద్రబాబు తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి నడుచుకుంటేనే ఎపిలో నిర్ణయాలు సక్రమంగా ఉంటాయి. సిఎంగ ఆచంద్రబాబు ప్రమాణ స్వీకారం చేనున్న సందర్భంగా మంత్రివర్గంలో స్థానం కోసం ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. టిడిపి, జనసేన, బిజెపి సభ్యులతో ఉమ్మడిగా క్యాబినెట్ ఏర్పాటవుతుందనే చర్చ జరుగుతోంది. మంత్రులుగా 25 మందికి అవకాశం ఉంది. వీటిలో పార్టీల వారీగా ఎన్ని అనేది తేలాల్సి ఉంది. సమర్థుడైన వ్యక్తిని స్పీకర్‌గా ఎంచుకోవాల్సి ఉంటుంది. గతంలో ఉమ్మడి ఎపిలో స్పీకర్‌గా పనిచేసిన అనుభవం జనసేన ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌కు ఉంది. ఆయన కూడా మంత్రి పదవి రేసులో ఉన్నారు. టిడిపి నుంచి మాజీమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు పేరు మాత్రం మొదటి వరుసలో ఉంది. ఆయనకు గతంలో లానే ఆర్థిక, న్యాయ శాఖలు అప్పగించే అవకాశం ఉంది. 2019 నుండి 2024 వరకూ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులుగా కీలకపాత్ర పోషించిన వారికి తొలి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఉమ్మడి జిల్లాల వారీగా చూసుకుంటే శ్రీకాకుళం జిల్లా నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఇద్దరిలో ఒకరికి ఇచ్చే అవకాశం ఉంది. విజయనగరం నుంచి మాజీ మంత్రులు కిమిడి కళా వెంకట్రావు, కె మురళీమోహన్, ఆర్‌విఎస్‌కెకె రంగరావు, అదితి గజపతిరాజు ఆశిస్తున్నట్లు తెలిసింది. విశాఖపట్నం నుంచి వంగలపూడి అనిత, చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావుకు అవకాశం ఉంటుందని అంటున్నారు. తూర్పు గోదావరి జిల్లా నుంచి మాజీమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, వేగుళ్ల జోగేశ్వరరావు రేసులో ఉన్నారు. పశ్చిమ గోదావరి నుంచి పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, ఉమ్మడి కృష్ణా నుంచి కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి లో ఇద్దరిలో ఒకరికి, గద్దె రామ్మోహన్‌రావు, బొండా ఉమామహేశ్వర రావు, మైలవరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పోటీపడుతున్నారు. గుంటూరు నుంచి రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మహిళా కోటాలో గుంటూరు పశ్చిమ నుండి భారీ మెజార్టీతో గెలిచిన గల్లా మాధవి రేసులో ఉన్నారు. ప్రకాశం నుంచి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కొండెపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో బాల వీరాంజనేయస్వామి గత అసెంబ్లీలో తన వాణిని వినిపించారు. నెల్లూరు జిల్లా నుంచి మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, పి నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల పేర్లు రేసులో ఉన్నాయి. ఈ జిల్లాకు రెండు మంత్రి పదవులు ఖాయంగా దక్కుతాయని చెబుతున్నారు. కడప జిల్లా నుంచి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, కర్నూలు జిల్లా నుంచి టిజి భరత్, మైనార్టీ కోటాలో ఎన్ఎండి ఫరూక్, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పేర్లు వినిపిస్తున్నాయి. అనంతపురం జిల్లా నుంచి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత రేసులో ఉన్నారు.

# నేటినుంచి ప్రజావాణి పునఃప్రారంభం

(మొదటి తరువాయి)

ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నుంచి పునః ప్రారంభం కానున్నట్లు ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందు వల్ల ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు.

# ప్రభుత్వం ఏర్పడక ముందే దాడులు

(మొదటి తరువాయి)

వాతావరణం నెలకొందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకాక ముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ఈ మేరకు గురువారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.'రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఏర్పాటుకాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికారపార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయింది. వెరసి ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకూ, సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటాం' అని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. 175 అసెంబ్లీ స్థానాలకు కేవలం 11 స్థానాల్లో మాత్రమే గెలిచింది. ఇక తెలుగుదేశం పార్టీ 135 స్థానాల్లో అఖండ విజయంతో అధికారం చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ఏకంగా 164 స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో ఓటమిని అంగీకరిస్తూ జగన్ సీఎం పదవికి రాజీనామా చేసేశారు. ఇక ఈనెల 12న రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది.

# మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో సందడి

(మొదటి తరువాయి)

పవన్ కల్యాణ్‌కు మెగాస్టార్ చిరంజీవి ఘన స్వాగతం పలికారు. తమ్ముడు పవన్ అన్న చిరంజీవి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. చిరు కూడా తమ్ముడిని ఆలింగనం చేసుకుని అబినందించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ లోని చిరంజీవి నివాసానికి తన భార్య, కొడుకుతో కలిసి పవన్ వెళ్లారు. ఈ సందర్భంగా పవన్‌కు మెగా ఫ్యామిలీ గ్రాండ్ వెల్‌కమ్ చెప్పింది. ఎమ్మెల్యేగా గెలిచాక తొలిసారి పవన్, చిరంజీవి దగ్గరకు వచ్చారు. పవన్ కు పూలమాల వేసి గ్రాండ్ వెల్ కమ్ చెప్పారు చిరంజీవి. కేక్ కట్ చేసి మెగా ఫ్యామిలీ సెలబ్రేట్ చేసుకున్నారు. జనసేన కార్యకర్తులు, అభిమానులు పెద్ద ఎత్తున చిరంజీవి నివాసానికి చేరుకుని టపాసులు కాల్చారు. ఈ సెలబ్రేషన్స్ కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. జూన్ 4న మంగళవారం వెలువడిన ఏపీ ఎన్నికల ఫలితాల్లో జనసేన పార్టీ 100 శాతం స్ట్రైక్ రేటుతో పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలు, 2 లోక్ సభ స్థానాల్లో ఘన విజయం సాధించింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఈ ఎన్నికల్లో 164 అసెంబ్లీ స్థానాలతోపాటు 21 ఎంపీ సీట్లను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కూటమి విజయంలో పవన్ కల్యాణ్ కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో నాగబాబు కూడా పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో ఆధిక్యంలో తీన్మార్ మల్లన

(మొదటి తరువాయి)

పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితాల ప్రకటనలో అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టారు. రిటర్నింగ్ అధికారి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు. తమ అభ్యంతరాలు స్వీకరించిన తర్వాతనే కౌంటింగ్ మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పక్రియను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతానికి మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తి కాలేదు. నాలుగో రౌండ్ ఫలితం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. కాగా, బీఆర్ఎస్ నేతలతో అధికారులు చర్చలు జరుపుతున్నారు. ఈ క్రమంలో ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న ఉన్నారు. అయితే నల్గొండ కౌంటింగ్ కేంద్రంలో ఆర్వో తీరును నిరసిస్తూ రాకేశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన గెలుపును అడ్డుకునేందుకు ఓట్ల లెక్కింపులో అనేక అవకతవకలకు పాల్పడుతున్నారు. కౌంటింగ్ కేంద్రాల నుంచి తమ ఏజెంట్స్‌ను బయటకు పంపించేస్తున్నారు. ఏకపక్షంగా ఫలితాలు ప్రకటిస్తున్నారు. రౌండ్లు పూర్తయిన తర్వాత కనీసం తమ ఏజెంట్స్ వద్ద సంతకాలు కూడా తీసుకోవడం లేదు. ఆర్వోను కలిసేందుకు వెళ్తే పోలీసులు అడ్డుకుంటున్నారు. 3 గంటల పాటు ఆర్వో ఆఫీస్ వద్ద పడిగాపులు పడాల్సి వస్తుంది. 17 వేల పైచిలుకు మెజార్టీని 18 వేల పైచిలుకుగా ఏకపక్షంగా ప్రకటించారు. మూడో రౌండ్‌లో తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజల తీర్పును శిరసావహిస్తాం. కానీ పారదర్శంగా కౌంటింగ్ జరపాలన్నది తమ డిమాండ్. ఒకే హాల్‌లో వెయ్యి ఓట్ల తేడా వచ్చింది. రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకువాలి.

# భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డ

**-భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్.**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని రెండు లక్షల 25 వేల మెజార్టీతో గెలిపించిన భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ అన్నగెలుపును తన భుజాల మీద వేసుకున్న టువంటి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ముఖ్యంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి,హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. 2024 పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో బూత్ స్థాయిలో గడప గడపకు తిరిగి ప్రచారం చేసినటువంటి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు, జిల్లా కమిటీ సభ్యులకు అసెంబ్లీ అధ్యక్షులకు, అసెంబ్లీ కమిటీ సభ్యులకు,మండల అధ్యక్షులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను రాబోయే రోజుల్లో మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో భువనగిరి పార్లమెంట్ అభివృద్ధిజరుగుతుందని ఈ ప్రజా ప్రభుత్వ పాలనలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు అందరికీ సంక్షేమ పథకాలను అందుతాయని విద్యార్థులకు నిరుద్యోగులకు రైతులకు మహిళల అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రభుత్వ నడుస్తుందని తెలియజేశారు.

## ఉపాధి హామీ పథకంలో చేపల చెరువు నిర్మాణ పనులు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో గురువారం రోజు చేపల చెరువు (ఫిష్ పాండ్) నిర్మాణం కోసం కోలతలను ఇచ్చి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్, టీఏ జే యాదిరెడ్డి, ఎఫ్ఏ డి సుమలత శ్రీశైలం గౌడ్ మరియు కొరటికల్ చేపల పెంపకందారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా అనాధలకు అరటిపండ్లు పంపిణీ



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుపెల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్సం స్వామి ఆధ్వర్యంలో రాయగిరిలోని సహృదయ అనాథాశ్రమంలో అనాధలకు అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుధగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, ఓబిసి మండల ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్, ఓ బి సి గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కుకుట్ల ఇస్తారి, కలకుంట్ల బిక్షపతి ,కుంభం సత్తయ్య, సాగర్ల బిక్షపతి, గజం చింటూ, చిక్క నరేష్, కోల మహేష్, కుంభం శీను, కలకుంట్ల భానుగౌడ్, సాప బిక్షపతి,బచ్చలి మల్లయ్య,బుద్ధి చంద్రయ్య, బ్యాగరీ అశోక్, దాసరి లింగం, కదేరి కనకయ్య, కుంభం జహంగీర్ , కుకుట్ల మధు, చెక్కల బిక్షపతి ,గాజ మహేష్, కొమ్ము మహేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు

**- టిజెయు జిల్లా అధ్యక్షులు షానూర్**



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్. వారితోపాటు జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబతిని మత్స్యస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న,విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ, ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగదారి శ్రవణ్, కోశాధికారి చింత కింది కృష్ణ, ఎలుగల శ్రీనివాస్, సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డా.మల్లు గౌతమ్ రెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
పెండింగ్ లో ఉన్న ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. గురువారం స్థానికంగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పిహెచ్సి సెంటర్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని ప్రతి నెల రెండో తేదీన పారితోషకం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ అవసరం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని, చనిపోయిన ఆశ వర్కర్ల కుటుంబానికి మట్టి ఖర్చుల కింద 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంటు రామారావు ఆశ వర్కర్ పద్మ, కవిత, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం జోలికొస్తే ఆత్మ బలిదానాలకైనా సిద్ధమే

**-పెద్దపల్లి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గా ఎరుకల రాజకిశోర్ నియామకం**
**-మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా" పసుల రాంమూర్తి**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
గురువారం రోజు గోదావరి ఖని పట్టణ లోని గోదావరి ఫంక్షన్ హాల్ లో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు దేవి లక్ష్మీనరసయ్య అధ్యక్షతన మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్ లు హాజరు అయి మాట్లాడుతూ రాబోయే కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగం రద్దు చేస్తాం అనే ఆలోచన ఉంటే తెలంగాణ రాష్ట్రం నుండి ఉద్యమాలు ప్రారంభం చేసి దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం మెడవంచుతామని మండి పడ్డారు భారత రాజ్యాంగ జోలికి వస్తే ఉద్యమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం నకు బుద్ధి చెబుతామని హెచ్చరించారుపెద్దపల్లి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గా ఎరుకల రాజ్ కిషోర్ కు నియామక పత్రం అందచేశారు కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి జాతీయ యువజన ప్రధాన కార్యదర్శి మగ్గిడి దీపక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరమళ్ళ పురుషోత్తం బేడా మల్లేశం రాష్ట్ర కార్య దర్శులు గద్దల తిరుపతి దేవర్కొండ మధు మహిళ రాష్ట్ర కార్యదర్శి గంట బబిత నీరటి శంకర్ ఉండింటి సురేష్ ఉండింటి మహేష్ కయిత సాయి సురేష్ బొంతలా భానుప్రసాద్ ధముఖ పవన్ కుమార్ కొండ రవీందర్ ఎరుకల రాకేష్ బీమా సుధీర్ భీమా శివ బొమ్మక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రతీ ఇంటికి ఒక రక్త దాత తయారవ్వాలి

**- దళిత రత్న కొత్తపల్లి సైదులు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రి లో మా బంధువు వెంకటమ్మ (అత్త) 60 సం. కి కాలు విరిగి అత్యవసర పరిస్థితిలో శస్త్రచికిత్స కోసం 3 యూనిట్లు రక్తం అవసరం కాగా మా సోదరుడి కొడుకు చింటూ (బి పాజిటివ్) తో రక్తదానం చేయించడం జరిగింది,ఇప్పటి వరకు 2 వ సారి చింటూ రక్త దానం చేయడం జరిగింది,ఆపద వచ్చిన ప్రతిసారి ఎవరో ఒక రక్తదాత కోసం ఎదురు చూడకుండా ప్రతి ఇంట్లో ఒక రక్తదాత తయారు కావాలని ఉద్దేశంతో మా కుటుంబం నుంచి రక్తదాతలుగా తయారవడం కోసం యువతను ముందుకు తీసుకురావడం జరుగుతుంది ,అలాగే ప్రతి ఒక్కరు ప్రతి ఇంట్లో ఒక రక్తదాత ను తయారు చేయాలనీ సమాజిక కార్యకర్త, దళిత రత్న కొత్తపల్లి సైదులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, రక్త అవసరం ఎంతో ఎక్కువగా ఉంది దాతలు తక్కువగా ఉన్నారు కావున ప్రతి ఒక్కరు ఈ నియమాన్నే పాటించాలని సూచిస్తూ, రక్తదాతలందరికి ధన్యవాదములు తెలపడం జరిగింది.

# నీట్ ర్యాంకర్ ను సన్మానించి న మిర్యాలగూడఎమ్మెల్యే బీఎల్ఆర్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణానికి చెందిన భూక్యా సిరి వెన్నెల సాయి ఎస్టీ కేటగిరిలో జాతీయ స్థాయి 18వ ర్యాంక్ సాధించిన సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్వయంగా వారి స్వగృహానికి వెళ్లి విద్యార్థిని మరియు వారి కుటుంబ సభ్యులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపి భూక్యా సిరి వెన్నెల సాయి కి స్టెతస్కోప్ ని బహుమతిగా ఇచ్చి ఇలాగే ఉన్నత విద్యను అభ్యసించి మంచి డాక్టర్ గా వారి సేవలను నలుగురుకీ ఉపయోగపడేలా ఉండాలని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు, మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు పచ్చ రొట్ట విత్తనాలను అందించాలని వినతిపత్రం



**నర్సింహుల పేట /తరంగాలు న్యూస్**
నర్సింహులపేట మండలంలో అర్హులైన ప్రతి రైతుకు పచ్చ రొట్ట విత్తనాలు అందించాలని కోరుతూ మండల వ్యవసాయ శాఖ అధికారికి ఏఐకేఎంఎస్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు లింగన్న మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపద్యంలో రైతులకు విత్తనాలు అందించాలని, నకిలీ విత్తనాలను నివారించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.

## దద్దరిల్లిన వాతావరణం.



**తరంగాలు/నూగూరు వెంకటాపురం**
మండల పరిధిలోని సూరవీడు గ్రామంలో కొద్ది క్షణాల తేడాతో మూడు చోట్ల పిడుగు పడింది, కానీ ఎటువంటి ప్రమాదము చోటు చేసుకోలేదు.. ప్రజలంతా ఒక్క సారి గా ఆ దద్దరిల్లిన పిడుగు శబ్దానికి ఉలిక్కిపడ్డారు.

# బి ఆర్ ఎస్ పార్టీ కి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### -ఎంపీ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
బాల సముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో భారత రాష్ట్ర సమితి వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటమి గెలుపు అనేది సహజం అని,ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని, ప్రజల పట్ల నిబద్ధతతో ఉంటామని, కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజల్ని మోసం చేస్తుందని అన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ ని చేస్తామని చెప్పి రైతులను మోసం చేస్తూ, వారి ఓట్లను దండుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక మోసపూరిత హామీలతోపాటు డబ్బులను కూడా పంపిణీ చేసి ఎన్నికల్లో గెలిచిందని అన్నారు. ప్రజల తీర్పును శిరసా వహిస్తానని, రానున్న రోజుల్లో తిరిగి బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు. 64 మంది ఎమ్మెల్యేలతో గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో 8 సీట్లకే పరిమితమైందని ఆరు నెలల్లోనే ఇంత వ్యతిరేకత వచ్చిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో, ముఖ్యమంత్రి ఇంతకుముందు ఎంపీగా గెలుపొందిన మల్కాజిగిరిలో సైతం బిజెపి అభ్యర్థులు గెలిచారంటే సీఎం పాలన ఏ విధంగా ఉందో ప్రజలకు అర్థమైందన్నారు. 6 గ్యారంటీలో 13 అంశాల్లో ఐదు హామీలను నెరవేర్చకుండానే నెరవేర్చిందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ఇంకా ప్రజలను మభ్యపెడుతూ అభివృద్ధి ఆక్షేపణ లేకుండా చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి కి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయ దంకా మోగించిందని అన్నారు. ఇది కూడా సీఎం జిల్లా కావడం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ని సైతం ఓడిపోవడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మంత్రులంతా కలిసి 15 ఎంపీలను గెలుస్తామని చెప్పినటువంటి వారు 8 సీట్లు గెలిచారని, వారి అంచనాలు తలకిందులు అయ్యాయని అన్నారు. బిజెపి పార్టీ కూడా దేశవ్యాప్తంగా అనుకున్న స్థానాలు గెలవలేక పోయిందని, బిజెపిపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, అందుకే పార్లమెంట్ స్థానాలు భారీగా తగ్గాయని అన్నారు. ఎన్ డి ఎ కూటమి లోని పార్టీలతో జతకట్టి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా మరొకసారి కాబోతున్నారే తప్ప, 400 సీట్లు గెలుస్తామన్న బిజెపి గతంలో గెలిచిన సీట్లు కూడా గెలవలేదని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు జాతీయ పార్టీలను చూసి ఓటేసారని అన్నారు. అయినా కానీ వరంగల్ లోక్ సభ స్థానంలో సుమారు రెండు లక్షల 30 వేలు ఓట్లు బి ఆర్ ఎస్ పార్టీకి రావడానికి కృషి చేసినటువంటి కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు, మాజీ ఎమ్మెల్యేలకు, మాజీ ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని,చిహ్నాల మార్పుల పైన,తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పైన దృష్టి పెట్టకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడతల సారంగపాణి,నార్ల గిరి రమేష్, నయీముద్దీన్,చింతం యాదగిరి ,సయ్యద్ మసూద్, బండి రజనీ కుమార్,జోరిక రమేష్ పోలపల్లి రామ్మూర్తి,చంద్రమోహన్, సల్వాజి రవీందర్ రావు,రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఖలీల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

# మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ వేన్ రెడ్డి





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని పైలాన్ పార్క్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి మొక్కలు నాటారు ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని, పర్యావరణ హితమైన అలవాట్లను నిత్యజీవితంలో అలవాటు చేసుకోవాలని చైర్మన్ అన్నారు. పార్కుల్లోని సందర్శకులచే మున్సిపల్ కౌన్సిలర్లచే పర్యావరణ ప్రతిజ్ఞనుచేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీమతి కామిశెట్టి శైలజ భాస్కర్,ఎం డి బాబా షరీఫ్,కొరగొని లింగస్వామి,సుల్తాన్ రాజు,బొడిగె బాలకృష్, వార్డు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల పరిధిలోని వంకమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చెక్క లింగస్వామి ముదిరాజ్ అనారోగ్యంతో బాధ పడుచుండగా వారి వైద్యానికి,సంబంధించి,పోచంపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిచే 2.30,000/వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును మంజూరు చేపించడం జరిగింది. ఆపదలో ఉన్న పేదవారిని ఆదుకునే ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డికి పంకమామిడి కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్,యాదవ్ ఆర్ జి పి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్ మండల పార్టీ ప్ర.కార్యదర్శి తోట శ్రీనివాస్,వంకమామిడి గ్రామ సర్పంచ్ బొడిగె శంకరయ్య,ఉపసర్పంచ్ జింక జంగయ్య,మాజీ ఉపసర్పంచ్ చెక్క ముత్యాలు ముదిరాజ్ మాజీ వార్డు సభ్యులు చెక్క జ్యోతిర్మయి జంగయ్య,ముదిరాజ్,పాల్గొన్నారు.

# విత్తన విక్రయ షాపుల ఆకస్మిక తనిఖీ

### -జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
విత్తన విక్రయ షాపులు షాపులో ఉన్న విత్తనాలు, నిల్వ వివరాలు రైతులకు అర్థం అయ్యేలా తెలుగులో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, స్థానిక గాంధీ చౌక్, బర్మా షెల్ రోడ్ లోని విత్తన, ఎరువుల విక్రయ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, షాపులలో స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ. రేటు, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, దుకాణదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏ ఏ ప్రాంతాల నుండి వస్తున్నది, ఏ ఏ రకాలు అడుగుతుంది అడిగి తెలుసుకున్నారు. ఇతర షాపులకు అమ్మినది, రైతులకు నేరుగా అమ్మినది రిజిషర్లు విడి విడిగా నిర్వహించాలన్నారు. షాపుల వద్ద విత్తన కొనుగోలుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడి నుండి వచ్చింది, ఏ పంట సాగు చేస్తున్నది, గత సీజన్ లో ఏ పంట సాగు చేసింది, ఏ రకం విత్తనాలు కొంటున్నది, షాపు వారు ఎం.ఆర్.పి. రేటుపై ఇస్తున్నారా, అదనంగా అడుగుతున్నారా అడిగి తెలుసుకున్నారు. మార్కెట్



లో 240 రకాలు ఉన్నట్లు, ప్రతి రకం ఒకే విత్తనాలని, ఒకే దిగుబడి ఇస్తాయని, పేరును చూసి, అదే రకం విత్తనాలు కావాలని, ఆ రకానికి డిమాండ్ పెంచి, రైతులు ఇబ్బందులు పడొద్దని తెలిపారు. భూమి పరిస్థితి, యాజమాన్య పద్ధతులను బట్టి, దిగుబడి ఉంటుందని, విత్తన రకాన్ని బట్టి కాదని, అన్నిటికీ సమాన దిగుబడి వస్తుందని అన్నారు. రైతులు తమ భూముల్లో ఒకటికి మించి రకాల విత్తనాలను కొనుగోలు చేసి సాగుచేయాలని కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. పోలీసు, రెవెన్యూ అధికారులను సమన్వయము చేసుకుని అన్ని దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం సహించేది లేదని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. జిల్లాలో విత్తనాలు ఎలాంటి కొరత లేదని, అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. రైతులు ప్యాక్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని, లూజ్ విత్తనాలు, సీల్ తీసిన విత్తనాలు కొనవద్దని ఆయన అన్నారు. విత్తనాలు కొనే ముందు రైతులు హాలోగ్రామ్ చూసి కొనాలని ఆయన తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలోను, రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాలు విస్తృత పరచాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస రావు, ఖమ్మం అర్బన్ మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై సంపూర్ణ అవగాహన ఉండాలి

### -ఏసీపీ వెంకటేష్,సాంబరాజు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని ఏసీపీ వేంకటేశ్, సాంబరాజు అన్నారు. జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు 2023 అమలులోకి తేనున్న నేపథ్యంలో పలు కేసుల నమోదు, దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ఇందులో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించేలా శిక్షణ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని కాలేజ్ లో బ్యాచ్ ల వారిగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత, సామజిక న్యాయం కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కొరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ శ్రీధర్, ఎస్సైలు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, గిరిధర్ రెడ్డి, ఖూషకుమార్ పాల్గొన్నారు.

## మృతురాలి భౌతిక దేహానికి డిసిసిబి చైర్మన్ నివాళి...



**తరంగాలు ప్రతినిధి/ఐనవోలు**

ఐనవోలు గ్రామానికి చెందిన వడిచెర్ల శ్రీనివాస్,వడిచెర్ల గోపి తల్లి అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మృతురాలి భౌతిక దేహానికి పూలమాల వేసి అనంతరం బాధిత కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ల పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మోతే పిచ్చిరెడ్డి



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కాళీ ఏర్పడిన డైరెక్టర్ల స్థానంలో కంచర్ల విద్యాసాగర్ రెడ్డిని మరియు భాషబోయిన కేతమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదుపరి డైరెక్టర్లు అందరూ సమావేశంలో మోతే పిచ్చి రెడ్డిని సంఘ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో సంఘ డైరెక్టర్లకు మరియు సభ్యులకు మోతే పిచ్చిరెడ్డి కృతజ్ఞత అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా భాషబోయిన పాపయ్య యాదవ్ నిర్వహించడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### -వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య...




**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామపంచాయితీలో హెడ్మాస్టర్ అధ్యక్షతన బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య హాజరై బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. దమ్మన్నపేట పాఠశాలలో విశాలమైన గ్రౌండ్ తో పాటు నాణ్యమైన విద్యను బోధించే ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిద ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ బి మహేష్ నాయక్ మాట్లాడుతూ మా దగ్గర చదువుకున్న విద్యార్థులకు మంచి విద్య అందిస్తామని కావున తల్లిదండ్రులు ఆలోచన చేయాలని కోరారు .ప్రవేటు పాఠశాలల కన్నా మేము మంచి విద్య అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హైమా, సి ఎ మండల పద్మ, టీచర్లు సత్యనారాయణ రెడ్డి, కవిత ,సరళ , సరస్వతి, రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబ్ పేరుతో మోసం చేసిన వ్యక్తిపై చర్యలు ఎక్కడ..

**-యువకుల ను నిరుద్యోగులను మోసం చేసే ఘనుడికి వత్తాసుపలుతున్న ప్రజాప్రతినిధులు.**

**-టీ ఎస్ ఎస్ ఏ,ఫౌండర్ ప్రెసిడెంట్ కూరెళ్ళ మహేశ్.**



**తరంగాలు //హైదరాబాద్ టౌన్ //**

ఐటీ కట్టకుండా ప్రభుత్వానికి లక్షల్లో గండి కొడుతున్న ఈ మోసగాడిని పట్టుకొని చట్ట పరమైన చర్యలు చెప్పటి బాధి తులకు నాయ్యం చేయాలని . తెలంగాణ సోషలిస్ట్ విద్యార్థి సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్ కూరెళ్ళ మహేశ్ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళసత్యం తీవ్రంగా కండించిన్నారు. సోమవారం వారు ఇట్టి విషయం పై రాష్ట్ర డి జి పి ని కలవనుంట్లు తెలిపారు.

## గ్రూప్-1 పరీక్ష నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఛీఫ్ సూపరిటెండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్స్,ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, ఐడెండిఫికేషన్ ఆఫీసర్స్,బయోమెటిక్ ఆఫీసర్లకు గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టీ జీ పి ఎస్ సి ద్వారా ఈనెల 9 వ తేదీన నిర్వహించబడుతున్న గ్రూప్ -1 పరీక్ష ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని,పరీక్ష వ్రాసే అభ్యర్ధులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలని ఆదేశించారు.ఛీఫ్ సూపరింటెండెంట్లు పరీక్ష నిర్వహణను చేపట్టాలని, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు కేంద్రాలలో సీటింగ్ అరేంజ్మెంట్,వసతులు పరిశీలించాలని,ఆడ మగ అభ్యర్ధులకు విడివిడిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలని, ఇతరులను అనుమతించవద్దని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ యాక్షన్ ప్లాన్ కార్యాచరణతో పరీక్షాల కేంద్రాలను పరిశీలించాలని,పరీక్ష రోజున ప్రతి సెంటర్ మూడు సార్లు పరిశీలించాలని, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు అభ్యర్ధుల ఐడి కార్డులతో హాల్ టిక్కెట్లను పరిశీలించాలని,పరీక్షా కేంద్రాలలో ఎవరికీ మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని,ఒక చీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రము ఎమర్జెన్సీ కోసం అనుమతి ఉందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పరీక్ష వ్రాసే అభ్యర్ధులు కొన్ని సూచనలు,జాగ్రత్తలు పాటించాలని తెలియచేస్తూ కోరుతూ,ఈ నెల 9 వ తేదిన జరిగే గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయము10:30 గంటల నుండి మద్యాహ్నం1:00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని,సుమారు 3349 అభ్యర్ధులు హాజరగుతున్నారని తెలిపారు.పరీక్ష కేంద్రాల గురించి,హాల్ టికెట్ డౌన్ లోడ్ గురించి జిల్లా స్థాయి హెల్ప్ లైన్ నెం. 8331997006, 8331997037 సంప్రదించవచ్చునని సూచించారు.హాల్ టికెట్ ను%ట్టిజూ://ఘఘ్.ంజూంఎ.ట్రశీజ.అఅ% వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్,చేసుకోవాలని,హాల్ టికెట్ ను ఏ 4 పేపర్ నందు ప్రింట్ తీసుకోవాలని తెలిపారు.హాల్



టికెట్లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోను గమ్తో అతికించాలని, అభ్యర్దులు పరీక్షహాలుకు హాల్ టికెట్ తో పాటుగా ఆధార్ కార్డు,పాస్ పోర్ట్,పాన్ కార్డ్,ఓటరు ఐడి కార్డు,ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి మరియు బ్లూ / బ్లాక్ బాల్ పాయింట్ పెన్ ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని,ఒకవేళ హాల్ టికెట్ లో ఫోటో సరిగా ముద్రణ కాకపోయినా,లేదా కనిపించనట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి/ అభ్యర్ధి చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన మూడు (3) పాస్పోర్ట్ సైజు ఫోటోలను, అండర్టేకింగ్ ఫామ్ టీఎస్పీఎస్సీవెబ్సైట్లో అందుబాటులో ఉన్న ఫార్మాట్తో పాటుగా తీసుకురావాలి.అట్టి ఫోటోలు,అండర్టేకింగ్ ఫామ్ ను పరీక్ష హాల్లోని,ఇన్విజిలేటర్కు,సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమతించబడతారని,లేనట్లయితే అభ్యర్ధిని పరీక్ష హాల్ లోకిఅనుమతించబడరని తెలిపారు.అభ్యర్ధులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళేందుకు అనుమతించబడరని, పరీక్ష హాలును వదలి వెళ్ళే ముందు,అభ్యర్థి ఓ ఎమ్ ఆర్ ఆన్సర్ షీట్ నుఇన్విజిలేటర్కు అందజేయాలని, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకుఅనుమతించబడరని,అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్ ను ఇవ్వకపోతే వారి ఓ ఎంఆర్ ఆన్సర్ షీట్ మూల్యాంకనం చేయబడదని తెలిపారు.చేతులకు మెహంది,టాటూలతో పరీక్షకు వెళ్లకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్,పడకపోవచ్చుననితెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్ధులు షూస్,సాక్స్ ధరించరాదని, కేవలము చెప్పులు మాత్రమే ధరించాలని, పరీక్ష కేంద్రము లోనికి ప్రవేశించడానికి ఉదయము 09:00 గంటల నుండి 10:00 గంటల వరకు అనుమతిఉంటుందని, ఉదయం10:00 గంటల తర్వాత ఒక్క నిమిషంఆలస్యమైననూ పరీక్ష హాలు లోనికి అనుమతించబడరని, పరీక్ష కేంద్రము మెయిన్ గేట్ ఉ.10:00 గం.లకుమూసివేయబడుతుందని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థికి ఒకవేళ చేతులు లేకపోతే సహాయకులు కావాలి అని ముందుగానే దరఖాస్తు చేసినవారికి మాత్రమే పరీక్ష కేంద్రము వారు స్క్రైబ్ ను ఇస్తారని, అనుమతి లేకుండా ఎవరూసహాయకులను తీసుకురాకూడదని తెలిపారు.అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి,పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలని కోరారు.పరీక్ష కేంద్రము లోకి వాటర్ బాటిల్అనుమతించరని,పరీక్ష కేంద్రం వారే త్రాగు నీటి సౌకర్యము కల్పిస్తారని,పరీక్ష కేంద్రము లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైలు ఫోన్ లు, కాలిక్యులేటర్లు,చేతి గడియారాలు,హాండ్ బ్యాగ్ లు,బ్లూటూత్ డివైస్ లు,పెన్ డ్రైవ్ లు,రైటింగ్ ప్యాడ్ లు, తెల్ల కాగితాలు అనుమతించబడవని,పరీక్ష కేంద్రము వద్ద వస్తువులు భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లోక్ రూమ్/ స్టోరేజీ సౌకర్యం కల్పించలేదని,కాబట్టి అభ్యర్ధులు ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు.పరీక్ష వ్రాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం, సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబడుతుందని,పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులు ఈ సూచనలు పాటించాలని కోరారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి,హరినాధ రెడ్డి శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి,టి జి పి ఎస్ సి రీజనల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ బాలాజీ, వ్యవసాయ శాఖ ఏడి నీలిమ,అధికారులు పాల్గొన్నారు.

## గంగారాం, బేతుపల్లి చెరువు అభివృద్ధి పనులు పరిశీలించిన సత్తుపల్లి ఎమ్మెల్యే

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా సత్తుపల్లి**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రామం లో గ్రామ సీనియర్ నాయకులు దాసరి చిట్టినాయన వారి కుమారుడు దాసరి మధు మోహన్ రెడ్డి అధికారులతో సహా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి గంగారం చెరువును సందర్శించారు. గంగారాం గ్రామ అభివృద్ధి కాంక్షిస్తూ స్వచంధం గా గ్రామ అభివృద్ధి కీ ముందుకు వచ్చి సొంత ఖర్చులతో గంగారాం గ్రామం లో గ్రామ చెరువు చుట్టూ మట్టితో కట్టలు పోసి ఆహ్లాద వాతావరణం ఏర్పాట్లు మరియు పిక్ నిక్ స్పాట్ గా తీర్చి దిద్దటానికి ఏర్పాట్లు మరియు బేతుపల్లి చెరువు లో ప్రతి సంవత్సరం బతకమ్మ గణేష్ నిమజ్జనం రోజు నిమజ్జన కార్యక్రమం రోజు అనేక ఇబ్బందులు బేతుపల్లి చెరువు కట్టమీద జరుగుతున్న సందర్భంగా



బేతుపల్లి చెరువు కట్ట మీద "ర్యాంప్ " లు ఏర్పాట్లు మరియు గంగారాం గ్రామం లో సుమారు 150 స్తంబాలు వాటి లైన్ అయ్యే ఖర్చు చేస్తున్న సందర్భంగా వాటిని పరిశీలించి గ్రామ అభివృద్ధి కీ సహకరిస్తున్న దాసరి మధు మోహన్ ని అభినంధిచి, గంగారాం, బేతుపల్లి చెరువు లు అధికారులు తో కలిసి పరిశీలించి తక్షణ ఏర్పాట్లు చెయ్యమని తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గంగారాం గ్రామ ప్రజలు గత ప్రభుత్వ హయం లో గ్రామ చెరువు, గ్రామ కంఠ భూములు కబ్జా అయ్యిన సంగతి ఎమ్మెల్యే కి పిర్యాదు చెయ్యగా ఎమ్మెల్యే దయానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ సమయం లో గ్రామ చెరువు భూమి, గ్రామ కంఠం భూములను అధికారులు తో దర్యాప్తు చేపించి ఎంతటి వారిని నా ఉపేక్షించేది లేదు అని మండిపడ్డారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం, గంగారాం, బేతుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ కి శు భాకాంక్షలు తెలియజేసిన

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసర్ విజయచందర్ రెడ్డి....

**తరంగాలు /సంగెం**



భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కజిగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా ఈటేల రాజేందర్ కి శు భాకాంక్షలు తేలియజెసి శాలువాతో సత్కరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గ ప్రబారి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి వారి తో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రబారి గట్టి కోప్పుల రాంబాబు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మెలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్ కాగితాల సాయికుమార్ బాదవతు రాజన్ నన్నెబోయిన శ్రీనివాస్ నాతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వద్దు.. ప్రభుత్వ బడి ముద్దు..




**తరంగాలు /నడికూడ:**

ప్రభుత్వ ఆదేశానుసారం బడిబాట కార్యక్రమంలో భాగంగా నడికూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు సంయుక్తంగా నిర్వహించిన "బడి బాట" కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నడికూడ గ్రామంలోని ప్రతి వీధి వీధి తిరుగుతూ "బడి బాట" ఫ్లెక్సీ మరియు కరపత్రాలు పంపిణీ చేస్తూ,భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల తల్లి దండ్రులను కలిసి పాఠశాలలో నెలకొన్న సౌకర్యాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలకు మీ పిల్లలను పంపవలసిందిగా జడ్పీ ఎస్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కృపమ్మలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్, శివ చేతన్, సుమలత, రాజన్న,కుమారస్వామి, రవీందర్, అంగన్వాడీ టీచర్ ఎన్.అనిత, ప్రైమరీ స్కూల్ వివో. భోగం కావ్య, నాగరాణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# సుందరయ్య పార్కు వాకింగ్ ట్రాక్ ను వెంటనే పునరుద్ధరించాలి..

## -హైదరాబాద్ జిందాబాద్





**హైదరాబాద్- తరంగాలు**

హైదరాబాదులో నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి సుందరయ్య పార్కు వాకింగ్ ట్రాక్ మళ్లీ పూర్తిగా నీటితో నిండిపోయింది. మే 16న వాకింగ్ ట్రాక్ వర్షపు నీటితో నిండిపోయిన సందర్భంగా అధికారులందరికి హైదరాబాద్ జిందాబాద్ నుండి ఫిర్యాదులు చేశాం. అయినా ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి ఏర్పడింది. మరొకవైపు వాకింగ్ ట్రాక్ పక్కనే ఉన్న ఇంకుడు గుంత లో చుక్క నీరు లేకుండా నిరూపయోగంగా ఉన్నది. వర్షం వచ్చిన ప్రతిసారీ పార్కు వాకింగ్ ట్రాక్ నీటితో నిండిపోతున్నది. అధికారులు ఇంకుడు గుంతలను నిర్లక్ష్యంగా వదిలేశారు. భవిష్యత్తులో వాకింగ్ ట్రాక్ వర్షపు నీటితో నిండకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ఇంకుడు గుంతలను వినియోగంలోకి తేవాలని హైదరాబాద్ జిందాబాద్ డిమాండ్ చేస్తున్నది. ముషీరాబాద్ నియోజకవర్గం లోని బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ ను గత సంవత్సరం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ఆధునికరించారు. మరమత్తులు చేశారు. కానీ వర్షపు నీరు పోవడానికి సరైన ఏర్పాట్లు చేయలేదు. దీంతో వర్షం వచ్చిన ప్రతిసారీ పార్కు వాకింగ్ ట్రాక్ నీటితో నిండిపోతున్నది. పార్క్ లో కొన్నిచోట్ల మొక్కలు ఎండిపోతున్నాయి. గడ్డి పైన ఆటలు ఆడుతున్నా పట్టించుకునే వారు లేక, దాని వలన గడ్డి ఎండిపోతున్నది. అన్ని చెట్లకు రెగ్యులర్ గా నీటి సరఫరా చేయటం లేదు. పిల్లల ఆట స్థలంలో కొన్ని పరికరాలు విరిగిపోయినాయి. రెండు ఇంకుడు గుంతలు నీరు లేకుండా నిరుపయోగంగా ఉన్నాయి. మొక్కలకు, ట్రాక్ కు వాటర్ పట్టిన సందర్భంలో పైపు లీకేజ్ ద్వారా ట్రాక్ బురదగా మారుతున్నది. ఇలాంటి అనేక సమస్యలతో రోజూ పార్కుకు వచ్చే వేలాది మంది సందర్శకులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వాకర్స్, యోగ చేసేవారు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరి కొంత మంది ట్రాక్ నీటితో నిండిన పరిస్థితి చూసి, తిరిగి వెళ్ళిపోతున్నారు. ఈరోజు మరల డిప్యూటీ డైరెక్టర్,యు బి డి (జిహెచ్ఎంసి) మరియు ఏఈ, జిహెచ్ఎంసి అధికారులకు కంప్లైంట్స్ చేయడం జరిగింది. సుందరయ్య పార్కు వాకింగ్ ట్రాక్ ను వెంటనే పునరుద్ధరించాలని, ఇంకుడు గుత్తులను వినియోగంలోకి తేవాలని హైదరాబాద్ జిందాబాద్ డిమాండ్ చేస్తున్నది.

# యన్ హెచ్ ఆర్ సి,డబ్ల్యూ ఈ ఓ నుండి తొలగింపు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ నుండి సహాయ కార్యదర్శి గా కొనసాగుతున్న బయ్యారం గ్రామానికి చెందిన గోనె శ్రీనివాస్ తండ్రి రామచంద్రయ్య ను ఆ బాధ్యతల నుండి తొలగించినట్లు యన్ హెచ్ ఆర్ సి,డబ్ల్యు ఈ ఓ చైర్మన్ మొయినొద్దీన్ విలేకరుల సమావేశంలో తెలిపారు. గోనె శ్రీనివాస్ అనే వ్యక్తి ఆర్గనైజేషన్ కార్యకలాపాలను తమ సొంత పనులకు వాడుకుంటున్నట్లు, అలాగే ఆర్గనైజేషన్ నియమ నిబంధనల విషయంలో కూడా అవకతవకలకు పాల్పడినట్లు సమాచారం తెలియడంతో ఆయనను ఆ పదవి నుండి తొలగిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి నుండి ఆర్గనైజేషన్ కు అతనికి ఎలాంటి లావాదేవీల గానీ, సత్సంబదాలు గానీ ఉండబోవని చైర్మన్ మొయినొద్దీన్ తెలిపారు. గతంలో కూడా అతను ఆర్గనైజేషన్ కు తెలియకుండా ఏవైనా అవకతవకలు చేస్తే తమకు సంబంధం లేదని తెలియజేసారు. అలాగే యన్ హెచ్ ఆర్ సి, డబ్ల్యూ ఈ ఓ లో ప్రస్తుతం కొనసాగుతున్న సభ్యులు ఎవరైనా స్వార్థ ప్రయోజనం కోసం ఆర్గనైజేషన్ పేరు వాడుకున్నట్లు సమాచారం అందితే వారిని కూడా సంస్థ నుండి తొలగించి వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అనునిత్యం ప్రజలకు అందుబాటులో.. కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ తరంగాలు**

ఇవ్వాల కురిసిన భారీ వర్షం కారణంగా హయత్ నగర్ డివిజన్ లోని హై కోర్ట్ కాలనీ లోని పలు విధుల్లో రోడ్ల పై నీరు నిలిచి బురదగా మారి కాలనీ వాసులకి మరియు వాహనదారులకి ప్రమాదకరంగా మారుతుందని సమాచారం రావడం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి వెంటనే సమందిత ఇంజనీరింగ్ అధికారులతో కలసి వర్షం లోను హై కోర్ట్ కాలనీ వెళ్లి మాన్ సూన్ టిమ్ సహాయం తో రోడ్ల పై వర్షపు నీరు నిలవకుండా లోతట్టు ప్రాంతాలకు వెళ్లే విధంగా ఏర్పాట్లు చైయడం జరిగింది. అదేవిధంగా కార్పొరేటర్ డివిజన్ లోని చాలా కలనిలో వర్షాలు పడిన ప్రతిసారి కాలనీ రోడ్ల పై వర్షపు నీరు నిలవడం జరుగుతుంది అని అధికారులకు వారు వివిరించారు. ఈ సహాయక చర్యల్లో %ాజ% అశోక్ రెడ్డి , %జుజు% రమేష్ , వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు



**యాదగిరిగుట్ట తరంగాలు**

యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన నివాసంలో 49 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

# పిడుగుపడి మహిళా మృతి



**తరంగాలు ప్రతినిధి-వెల్దండ**

వెల్దండ మండలంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. పెద్దాపూర్ గ్రామానికి చెందిన బేగారి జంగమ్మ విత్తనాలు నాటేందుకు పొలం వద్దకు వెళ్లింది. అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసి.. పిడుగు పడి జంగమ్మ మృతిచెందగా ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలించారు.

# గ్రూప్ -1 ప్రిలిమినరి పరీక్షకు ద్వారా అన్ని ఏర్పాట్లు పూర్తి





## -అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**వికారాబాద్ తరంగాలు**

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, పోలీస్ నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్ లు, జాయింట్ కస్టోడియన్ లతో జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.... జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు అన్ని వసతులను సిద్ధం చేశామన్నారు. టిజి పిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్ష సమయంలో పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణ చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో బయోమెట్రిక్ పై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర, టిజిపిఎస్సి రీజనల్ కోఆర్డినేటర్ రాజేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణలు ఉన్నారు.

# వికలాంగులు మీ సేవలో స్లాట్ చేసుకోవాలి

## -కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**వికారాబాద్ తరంగాలు**

జిల్లా వికలాంగులకు సదరం క్యాంపుకు సంబంధించి జూన్ 8 (శనివారం) ఉదయం 11.00 గంటల నుండి మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపులు జూన్ 11,13,21, 27, 29 తేదీల్లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపులకు స్లాట్ బుక్ చేసుకున్న అంగవైకల్యం, బుద్ధి మాంధ్యత, చెవుడు మూగ గల దరఖాస్తుదారులు హాజరుకావాలని అదేవిధంగా 10, 11,18,26 తేదీల్లో వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నిర్వహించే క్యాంపులకు అంగ వైకల్యం, అంధులు హాజరుకావాలని ఆయన తెలిపారు. తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల .




**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పాల్వంచ మండలంలోని పీయం శ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభోత్సవ ర్యాలీలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగామొదటగా కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు మరియు అమ్మ ఒడి- ప్రభుత్వ బడి అనే నినాదాలతో తో శాస్త్రి రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. శాస్త్రి రోడ్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేసి, ప్రభుత్వ బడుల్లో కల్పించే సదుపాయాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. 6నుండి 19 వరకు జరిగే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా, ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల వివరాలను, వాళ్ళు చదువుతున్న పాఠశాలల వివరాలను తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేశామని, నూతన హంగులతో విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలుకుతామని కలెక్టర్ తెలిపారు. జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ముందే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని దానికి తల్లిదండ్రులలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు తమ కేంద్రంలోని పిల్లల తల్లిదండ్రులు కు ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సదుపాయాలపై అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి, జిల్లా సంక్షేమ అధికారి విజేత, జిల్లా విద్యా శాఖ కోఆర్డినేటర్, పాల్వంచ , ఎంఈఓ,, మున్సిపల్ కమీషనర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ .

## -డాక్టర్ ప్రియాంక అల.



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

జిల్లాలో చేపడుతున్న బడిబాట, పుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపనులు, పారిశుధ్యం,విత్తనాలు,సీజనల్ వ్యాధులు మరియు త్రాగునీరు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులతో గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష సమావేశం నిర్వహించారు.

**-బడిబాట**-జూన్ 6 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా బడి వయసు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించే విధంగా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో కల్పించు సదుపాయాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటి కి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సదుపాయాలు మౌలిక వసతులు గురించి వివరించాలని అవగాహన కల్పించాలని తెలిపారు. లేబర్ ఆఫీసర్లు బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు

**అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతి.**

జిల్లాలో 642 పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన మరమ్మత్తులు అన్ని పూర్తి చేయలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని పాఠశాలను ప్రత్యక్షంగా తనిఖీ చేసి పాఠశాల మరమ్మతులకు మంజూరైన నిధులు చేపట్టిన పనుల వివరాల నివేదికలను అందజేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాల తనిఖీ సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండాలి అని పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తులు వేరే వివరాలు ఆమె తెలిపారు. జిల్లాలో 80 శాతం పనులు పూర్తి అయినవని మిగిలిన 20 శాతం పనులు జూన్ 12 నాటికి పూర్తి అవ్వాలని అధికారులను ఆదేశించారు.

**పుస్తకాల పంపిణీ** జిల్లాలో 85% పుస్తకాలు అన్ని మండల కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సోమవారం నాటికి అన్ని పాఠశాలలకు పంపిణీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను తనిఖీ చేసి ఎన్ని పుస్తకాలు వచ్చాయి, ఎన్ని పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ జరిగాయి అన్న వివరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకొని పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. జూన్ 12వ తారీఖున విద్యార్థులు పాఠశాల కు వచ్చేనాటికి ప్రతి విద్యార్థికి పుస్తకాలు పంపిణీ పూర్తి అవ్వాలని ఆదేశించారు.

**ఏకరూప దుస్తుల పంపిణీ** జిల్లాలో 1299 పాఠశాలలకు గాను అవసరమైన 63, 399 ఏకరూప దుస్తులకు గాను 50,300 ఏకరూప దుస్తులు తయారీ పూర్తి అయినవ ని మిగిలిన 13,099 ఏకరూప దుస్తుల తయారీ రానున్న రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తయారీ అయిన ఏకరూప దుస్తులు అన్ని పాఠశాలలకు పంపిణీ పూర్తి 10 వ తారీకు లోపల పూర్తిచేయాలని ఆదేశించారు. 12వ తేదీన విద్యార్థులు పాఠశాలలకు ఏకరూప దుస్తులు ధరించి వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం ను సందర్శించి వారికి నిర్దేశించిన ఏకరూప దు స్తుల వివరాలు, పూర్తి చేసిన వివరాలను పర్యవేక్షించాలని 8వ తారీకు లోపు దుస్తుల తయారీ పూర్తి చేయాలని, 10 మరియు 11 తేదీలలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**పారిశుద్ధ్యం** రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జూన్ 12న పాఠశాలల ప్రారంభం నాటికి ప్రతి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు,మరుగుదొడ్లు, మరియు తాగునీరు తదితర అన్ని సదుపాయాలు కల్పించాలని ఆమె తెలిపారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కాలువలను శుభ్రం చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసివేయాలని ఆదేశించారు. రహదారుల పైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని,పాత భవనాలు, ప్రహరీ గోడలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించి ఖాళీ చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్లీన్ అండ్ గ్రీన్ అని కార్యక్రమం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ ప్రాంతాలు, వైకుంఠధామాలు మరియు పల్లె ప్రకృతి వనాలు లో పారిశుధ్య పనులు చేపట్టాలని, పిచ్చి మొక్కలను తీసివేయాలని, మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోఏదైనా అపరిశుభ్రం కనపడినా,ఏదైనా సమస్య తలెత్తినా సంబంధిత అధికారుల ద్వారా సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిచో తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు.**

జిల్లాలో రానున్న వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించాల్సిన జాగ్రత్తలు, తీసుకోవలసిన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే నిర్వహించాలని,నీటి కుంటలు, పాత గృహాలు మరియు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి బ్లీచింగ్ చేయాలని, డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. జిల్లాలో ఎక్కువ వ్యాధులు నమోదయ్యే ప్రాంతాలను గుర్తించి, వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని, సురక్షితమైన తాగునీరు అందించాలని ఆమె అధికారులను ఆదేశించారు, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కొరకు జిల్లా కేంద్రంలో హెల్ప్ లైన్ 8688180344 ఇమాన్యుల్ నెంబర్ను ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**విత్తనాలు**

జిల్లాలో వర్షాకాలం సాగుకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రెండు లక్షల ఇరవై వేల ఎకరాల్లో పత్తి సాగు కు 541000 ప్యాకెట్ల పత్తి విత్తనాలు అవసరమని, జిల్లాలో 4,94,000 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని,564 దుకాణాల ద్వారా రైతులకు ఇబ్బందులు లేకుండా అమ్మకాలు చేపడుతున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 1,05,000 ప్యాకెట్ల పత్తి విత్తనాల అమ్మకం జరిగిందని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల అరికట్టేందుకు గాను జిల్లాలో రెండు టాస్కోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ప్రతి దుకాణాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. దుకాణాన్ని తనిఖీ చేయు సందర్భంలో స్టాక్ రిజిస్టర్, విత్తనాలు ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయి, రసీదు పుస్తకం మరియు ప్రతిరోజు రైతు అమ్మకం రిజిస్టర్ తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డీలర్లు నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరకు విత్తనాలను అమ్మిన,నకిలీ విత్తనాలను అమ్మిన లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి దుకాణంలో విత్తనాల స్టాక్ బోర్డ్ లో నమోదు చేయాలని తెలిపారు.రైతులు కొనుగోలు సమయంలో తప్పకుండా రసీదులు తీసుకోవాలని, కొనవద్దని కలెక్టర్ కోరారు.

**త్రాగునీరు** జిల్లాలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దటి కలకకుండా అధికారులు తీసుకున్న చర్యలు అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. ఈ గ్రామపంచాయతీలో రిజిస్టర్ ను తప్పనిసరిగా నమోదు చేయాలనిఅధికారులను ఆదేశించారు. రిజిస్టర్లో క్లోరినేషన్ వివరాలు నీటి సరఫరా వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని, మండల ప్రత్యేక అధికారులు రిజిస్టర్ను తనిఖీ చేయాలని ఆదేశించారు. త్రాగునీటి ట్యాంకుల మూతలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల అనుసారం మిషన్ భగీరథ నూతన యాప్ అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు మిషన్ భగీరథ కింద 2, 30000 మంచినీటి కనెక్షన్లు ఉన్నాయని, ,సరైన సమాచారం అందుబాటులో ఉంచటం కోసం ఈ యాప్ ద్వారా సోమవారం నుండి జిల్లాలో సర్వే నిర్వహించడం జరుగుతుందనిఆమె తెలిపారు. ప్రతి గృహానికి కులాయి తప్పనిసరిగా ఉండాలి అనే ఉద్దేశంతో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని,సర్వేలో నిర్దేశిత యాప్ ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న కులాయి, వాటికి నీటి వచ్చే నీటి సరఫరా తదితర వివరాలను పొందుపరచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు,రానున్న రెండు రోజుల్లో ఈ యాప్ వినియోగంపై అంగన్వాడీ కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండల ప్రత్యేక అధికారి తమ తనిఖీలు మరియు పరిశీలనలు తగు ఫోటోలతో నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన అన్ని మండలాల ప్రత్యేక అధికారులు మరియు సంబంధిత అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా ఈర్ల లింగస్వామి యాదవ్



**మునుగోడు తరంగాలు**

మునుగోడు మండలం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఈర్ల లింగస్వామి యాదవ్ ని నియమిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన లింగస్వామి యాదవ్ మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం నిరంతరం పని చేస్తానని, బీసీ ల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరేటి మల్లేష్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన సమైక్య అధ్యక్షురాలు జి ఇందిర



**నాంపల్లి తరంగాలు**

నాంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని అమ్మ ఒడి ఆదర్శ పాఠశాల చైర్మన్ మండల సమైక్య అధ్యక్షురాలు జి.ఇందిర ప్రారంభించారు. అనంతరం బ్రోచర్ ఆవిష్కరణ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, రెండు జతల ఉచిత యూనిఫామ్, రుచికరమైన శుచికరమైన మధ్యాహ్న భోజనం వారంలో మూడు రోజులు ఉడకబెట్టిన గుడ్లు, వారంలో మూడు రోజులు రాగి జావా, క్రీడా శిక్షణలు, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు ఉన్నాయి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, ఉపాధ్యాయులు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలో ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

**మేడిపల్లి తరంగాలు**



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని వీఎస్ఆర్ ఇటుక బట్టీలో ట్రాక్టర్ ఢీకొని 18 నెలల బాలుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వీఎస్ఆర్ ఇటుక బట్టీలో ఒరిస్సా కు చెందిన సారథి పోప్ అనే మహిళ కూలి పనిచేస్తుంది. గురువారం ఇటుక బట్టీలోని ఖాళీ స్థలంలో మహిళా కూలి కొడుకు అయిన 18 నెలల నిఖిల్ పోప్ ఆడుకుంటూ ఉండగా కమల్ మజాహి అనే వ్యక్తి ట్రాక్టర్ తో బాలుడిని ఢీకొట్టాడు. గాయపడిన బాలుడిని వెంటనే జగిత్యాల ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇటుక బట్టీలో కనీస సౌకర్యాలు, రక్షణ ప్రమాణాలు కల్పించకుండా ఉన్న బట్టి యజమాని తో పాటు అజాగ్రత్తగా ట్రాక్టర్ నడిపి తన కొడుకు మృతికి కారణమయ్యాడంటూ డ్రైవర్ పై బాలుడి తల్లి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపారు.

# ఎంపీపోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

## -గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న ఆధ్వర్యంలో




**గూడూర-తరంగాలు**

గూడూరు మండల కాంగ్రెస్ శ్రేణులు మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాం నాయక్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొమ్మలు నాయక్ గూడూరు టౌన్ ప్రెసిడెంట్ రాసమల యాకయ్య మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు, గ్రామ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు

# గుంతలమయమైన మాత శిశు ఆసుపత్రి రోడ్డు బాగుచేయండి..

**-జగిత్యాల ప్రతినిధి,తరంగాలు**

జగిత్యాల జిల్లా మాత,శిశు దవాఖాన జిల్లాలో పెట్టింది పేరు కానీ వెళ్లే దారి మాత్రం పెద్ద పెద్ద గుంతలు ఒక చిన్న వాన పడితే ఇక అంతే సంగతి ఆసుపత్రి రోడ్డు గుంతలతో నరకంగా మారి గర్భిణీ స్త్రీలు,రోగులు ప్రయాణానికి ఇబ్బంది పడుతున్నారు. అమ్మఒడి చేరే ప్రతి ఒక్కరు ఆలోచించవలసిన విషయం



నవమాసాలు మోసి కని పెంచే మాతృ మూర్తులు ఎన్ని అవస్థలు పడుతూ మనకు జన్మనిస్తారో ప్రతి మనిషికి తెలుసు కానీ ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవటం లేదని సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. తల్లులు పడే ఆవేదన పాలకులు అర్థం చేసుకోవటం లేదని అటు కలెక్టరెట్ కి వెళ్లే దారికి సెంట్రల్ లైటింగ్ తోపాటు అన్ని హంగులు ఉన్న రోడ్డు వేసారు,ఎవరో ఎప్పుడో ప్రయాణించే వైద్య కళాశాలకు మంచి రోడ్డు వేస్తారు కానీ నవజాత శిశువులకు జన్మనిచ్చే తల్లులు ఎలా పోతే వాపోతున్నారు. ఆసుపత్రి కి బస్ డిపో ఉండడం తో రాత్రి అయితే చాలు రోడ్డుకు ఇరువైపులా ఆర్టీసీ హైర్ బస్ లు నిలిపి కనీసం అంబులెన్స్ పోయే దారికూడా లేకుండా చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మెయిన్ రోడ్డునుండి దవాఖానకు పోయి వచ్చే ఆడవాళ్లు రాత్రి అయితే లైటింగ్ సౌకర్యం లేకపోవడం చీకటి, ఇరుకు రోడ్డుపై ఎవరు ఎలా వస్తారో ఏ వాహనం ఎక్కడ గుద్దివెల్లిపోతారో అని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నడక సాగిస్తున్నారు. మాతా శిశు దావాఖానకు వెళ్లే రోడ్డును బాగు చేయడానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఏంటి అన్నట్లే రోడ్డును వదిలేసారని ప్రజలు పట్టణ ప్రజలు , రోగులు కోరుతున్నారు.

# చీరకట్టుతో వయ్యారాలు వడ్డిస్తున్న శ్రీలీల....



చేయడానికి సినిమాల్లేవు.. కొత్తగా ఇప్పుడు ఆఫర్స్ వచ్చేలా కూడా కనిపించడం లేదు.. అందుకే మన చేతుల్లో ఏం లేదు కాబట్టి ఛిల్ అవ్వడమే బెటర్ అని ఫిక్సైపోయారు శ్రీలీల. దశ తిరిగేవరకు.. దేశాలు తిరిగేద్దాం అని రూట్ మ్యాప్ రెడీ చేసుకున్నారు ఈ బ్యూటీ. మధ్య మధ్యలో మంచి మంచి ఫోటోషూట్స్‌తో కాలం గడిపేస్తున్నారు. తాజాగా మరో ఫోటోషూట్‌తో పిచ్చెక్కించారు ఈ భామ. ఇండస్ట్రీలో టైమ్ ఎప్పుడు ఎలా టర్న్ అవుతుందో చెప్పడం కష్టమే. దానికి శ్రీలీలనే బెస్ట్ ఎగ్జాంపుల్. గతేడాది అంతా ఈ భామదే. 2023లో కనీసం ఒక్క టూర్ వెళ్లడానికి కూడా ఈమెకు తీరిక లేదు. స్కంద, ఆదికేశవ, భగవంత్ కేసరి, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్, గుంటూరు కారం.. ఇలా వరసగా వచ్చేసాయి. కానీ గుంటూరు కారం తర్వాత ఫ్రీ అయిపోయారు శ్రీలీల. ఉస్తాద్ భగత్ సింగ్ ఒక్కటే ప్రస్తుతం తెలుగులో శ్రీలీల చేస్తున్న సినిమా. ఇది మొదలవ్వడానికి ఇంకా టైమ్ ఉంది. ప్రస్తుతం కోలీవుడ్‌పై ఫోకస్ చేస్తున్నారు శ్రీలీల. ఈ మధ్యే అజిత్ సినిమాలో ఖరారైనట్లు తెలుస్తుంది. ఇక విజయ్ సినిమాలోనూ నటిస్తుందంటున్నారు కానీ క్లారిటీ లేదు. ఈ ఖాళీ టైమ్‌లో చదువుతో పాటు ఫోటోషూట్స్‌పై ఫోకస్ చేసారు ఈ బ్యూటీ. రెండేళ్లుగా బ్రేక్ లేకుండా పని చేస్తున్న శ్రీలీల.. ఇప్పుడు ఫ్రీ టైమ్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా ఈమె చీరలో చేసిన ఫోటోషూట్ బాగా వైరల్ అవుతుంది. చందమామలా మెరిసిపోతూ మతులు చెడగొడుతున్నారు శ్రీలీల. ఈ మధ్యే రవితేజ 75వ సినిమాలో శ్రీలీలకు ఆఫర్ వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. మొత్తానికి ధమాకాతో బ్రేక్ ఇచ్చిన మాస్ రాజయే.. మరోసారి శ్రీలీలకు బ్రేక్ ఇచ్చేలా కనిపిస్తున్నారు.




# నేడు విడుదలవుతున్న మనమే

టాలీవుడ్ యువ కథానాయకుడు శర్వానంద్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. కెరీర్ ప్రారంభం నుంచే 'గమ్యం', 'యువసేన', 'అమ్మ చెప్పింది', 'వెన్నెల' సినిమాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సంపాదించుకున్నాడు. అయితే ఈ నటుడికి ఇప్పటికి తెలుగులో బిరుదు లేదన్న విషయం తెలిసిందే. తాజాగా తన కొత్త సినిమా ఈవెంట్‌లో తన బిరుదును ప్రకటించారు మేకర్స్. శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మనమే' . ఈ సినిమాకు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తుండగా.. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రం జూన్ 7న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్ షురూ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చిత్ర బృందం హైదరాబాద్‌లో బుధవారం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ వేడుకకు టాలీవుడ్ దర్శకులు మారుతి, శివ నిర్వాణ, సాయి రాజేశ్‌లతో పాటు తదితరులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై చిత్రం

# విజయ్ దేవరకొండ తో రొమాన్స్ చేయబోతున్న సాయిపల్లవి

విజయ్ దేవరకొండతో సాయిపల్లవి స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. సాయిపల్లవి సినిమాల విషయంలో వేగం పెంచింది. ప్రస్తుతం ఆమె తెలుగులో 'తండేల్' చేస్తూనే హిందీలో రెండు భారీ ప్రాజెక్ట్‌లు చేస్తోంది. అలాగే తమిళంలో 'అమరన్'లో నటిస్తోంది. అయితే ఇప్పుడామె కొత్తగా మరో కథ విన్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ హీరోగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. దీన్ని దిల్‌రాజు నిర్మిస్తున్నారు. అందమైన ప్రేమకథతో రూరల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రం కోసం నాయికగా సాయిపల్లవిని ఖరారు చేసేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆమెతో కథా చర్చలు పూర్తయ్యాయని.. సినిమా విషయంలో ఆమె సానుకూలంగా ఉందని సమాచారం. దీన్ని వచ్చే ఏడాది సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు



## రకుల్ ప్రీత్ సింగ్ బ్యాక్ టు కెమెరా

# క్రేజీ సీక్వెల్ షూట్ షురూ



తెలుగులో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో సూపర్ హిట్ అందుకుంది రకుల్ ప్రీత్ సింగ్.జూనియర్ ఎన్టీఆర్, రాంచరణ్, మహేశ్ బాబు, రవితేజ, నాగార్జున లాంటి టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. రకుల్ ఈ ఏడాది ఫిబ్రవరిలో యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ జాకీభగ్నానీ (బాయ్ ఫ్రెండ్)తో వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిందని తెలిసిందే. కాగా పెండ్లి తర్వాత ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో మళ్లీ బిజీ అయిపోయినట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది దే దే ప్యార్ దే రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిందని తెలిసిందే. ఈ మూవీలో అజయ్ దేవ్‌గన్ ప్రియురాలిగా కనిపించింది రకుల్. అకివ్ అలీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం మంచి వసూళ్లు రాబట్టింది. కాగా ఈ మూవీకి సీక్వెల్ 2 ఇప్పటికే లాక్ చేశారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా సీక్వెల్ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. నేడు ముంబైలో షూటింగ్ షురూ అవగా.. రకుల్ ప్రీత్ సింగ్ షూట్‌లో జాయిన్ అయింది టీ సిరీస్ నిర్మిస్తున్న ఈ మూవీలో అజయ్‌దేవ్‌గన్‌తోపాటు అనిల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సీక్వెల్‌లో రకుల్ ప్రీత్ సింగ్ ఈ ఇద్దరు స్టార్ హీరోలతో రొమాన్స్ చేయబోతుందట. ఫస్ట్ పార్టులో 50స్‌లో ఉన్న వ్యక్తి 20స్‌లో ఉన్న అమ్మాయితో ప్రేమలో పడితే ఎలా ఉంటుందని చూపించగా.. సీక్వెల్‌లో డైరెక్టర్ ఎలాంటి స్టోరీ చూపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది




# డబుల్ ఇస్మార్ట్ పూర్తిలో రామ్

టాలీవుడ్ నటుడు ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ప్రస్తుతం ఒక మంచి కంబ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాడు. అప్పుడెప్పుడో ఇస్మార్ట్ శంకర్‌తో హిట్ కొట్టిన రామ్‌కి మళ్లీ సరైన హిట్ పడలేదు. ఈ మధ్య బోయపాటి డైరెక్షన్‌లో వచ్చిన స్కంద కూడా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఎ÷–లాప్‌గా నిలిచింది. ఈ సినిమా అనంతరం స్టార్ దర్శకుడు పూరీ జగన్నాథ్‌తో రామ్ డబుల్ ఇస్మార్ట్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా షూటింగ్‌లో ఉండగానే వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతున్నాడు రామ్. ఇప్పటికే హరిశ్ హరీష్ శంకర్‌తో ఒక సినిమా చేయబోతున్న రామ్ మరోవైపు నెట్‌ఫ్లిక్స్‌తో కలిసి డిజిటల్ ఎంట్రీకి రెడీ అవుతున్నాడు. ఇక ఇవి కాకుండా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను రామ్ లైన్‌లో పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. టాలీవుడ్ దర్శకుడు త్రివిక్రమ్‌తో రామ్ సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. హరీష్ శంకర్ ప్రస్తుతం మిస్టర్ బచ్చన్ షూటింగ్‌లో బిజీగా ఉండడంతో ఈ గ్యాప్‌ను రామ్ త్రివిక్రమ్‌తో ప్లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. రామ్ సోంత నిర్మాణ సంస్థ స్రవంతి బ్యానర్ లోనే ఈ ప్రాజెక్టు ఉంటుందని సమాచారం. త్వరలోనే ఈ విషయానికి సంబంధించిన క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**